నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కథాలి కృష్ణయ్య తల్లి అనారోగ్యంతో మరణించింది. కథాలి కృష్ణయ్య తల్లి అంత్యక్రియల కోసం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డి రూ. 10 వేలు కార్యకర్తల ద్వారా అందజేశారు. పేద కుటుంబాన్ని ఆదుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పేట సత్యారెడ్డి జోగు వాసు మత్స్య సహకార సంఘం అధ్యక్షులువెంకటరాములు,ఆంజ నేయులు, రామస్వామి, కథలు మాసయ్య ,అలుగు మీది కేశవులు ఉన్నారు.

ఎన్నికల రోజు ఈసీఐ గైలెన్స్ ప్రకారం పని చేయాలి:ఎస్పీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఈ నెల 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించే పోలీసు సిబ్బందికి ఎలక్షన్ రోజున చేయవలసిన, చేయకూడని విధులను సక్రమంగా ఈసి ఐ గైడ్ లైన్స్ ప్రకారం అమలు చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హల్ నందు పోలీసు సిబ్బందికి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని విధుల్లో కేంద్ర బలగాలు మహబూబ్ నగర్ పోలీసులతో పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద, కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని తెలిపారు., ఓటర్ల కు భయాందోళనలకు అవకాశం లేకుండా తమ ఓటు హక్కు ను స్వేచ్ఛ గా వేయడం లో భరోసా కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు.టీమ్స్ డ్యూటీ లు, ఏరియాలో ఏరియా డామినేషన్, కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్, విధుల గురించి వారికి వివరించారు.కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుందన్నారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

బీఆర్‌ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ

- ఐదు నెలలకే బయట పడిన కాంగ్రెస్ నైజం
- మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఎందుకు గెలిపించామా అంటూ ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ప్రజలు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బతుకుపై బరోసా ఇచ్చిన బీఆర్ఎస్‌ను అబద్దాల కాంగ్రెస్ మాయ మాటలు చెప్పి ఓటమి పాలు చేసింది. ఇచ్చిన ఏ ఒక వాగ్ధానం అమలు చేయక పోగా బీఆర్ఎస్‌పై దూష్ప్రచారం ఎత్తుకున్నది. సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న బాష యాస తెలంగాణ ప్రజలు ఈసడించుకునేలా చేస్తోంది. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తయినా.. ఈ ప్రాంత ప్రజలకు బరోసా ఇవ్వలేకపోయింది. ముఖ్యంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పారు. ఇందులో ఒక ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం మినహా ఏది సంపూర్ణంగా ప్రజలకు చేరడం లేదు. మహిళలకు ప్రతి నెల రూ. 2500 లు ఇస్తామని చెప్పారు. అది అతీగతి లేదు. ముఖ్యంగా డిసెంబరు 9న వరకు పంటరుణం రూ.2లక్షలు మాఫి చేస్తామని బహిరంగ ప్రకటన చేశారు. కాంగ్రెస్ మానిఫేస్టోలో చేర్చారు అదీ అమలు చేయడం లేదు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో వస్తే... రైతు బరోసా కింద ప్రతి ఎకరాకు ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పారు. ప్రతి బాలికకు ఒక స్కూటీ ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షలు ఇలా మొత్తం 420 వాగ్ధానాలిచ్చింది. ఇందులో నాలుగు వాగ్ధానాలైనా అమలు కాలేదు. అందుకే ప్రజలకు పూర్తిగా బరోసా ఇచ్చిన బీఆర్ఎస్ వైపు మరోసారి చూస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించి తీరాలని పట్టుదలతో ఉన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా బరిలో ఉన్న మన్నె శ్రీనివాస్‌రెడ్డికి రోజురోజుకు ఆదరణ పెరగుతోంది. గెలవడం ఖాయం అనిపిస్తోంది.

కేఐఓ నేషనల్ చాంపియనిషిప్ కు ఐశా తస్లీమ్ ఎంపిక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రానికి డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థి ఐశా తస్లీం ఈనెల 8 నుంచి 12 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగే కరాటే డూ ఇండియా ఆర్గనైజేషన్ నేషనల్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు అర్గన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్ కే మోసీన్ తెలిపారు. ఈ ఏడాది మార్చి 3వ తేదీన హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఐశా తస్లీం ప్రతిభచాటి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఐశా తస్లీమ్ - 54 కేజీల (14-15 ఏళ్ల విభాగం కుమితే లో పోటీపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో ఐశా తస్లీంను డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా అధ్యక్షులు, ఆలిండియా స్టైల్ చీఫ్ సాలాంబిన్ ఉమర్ అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. డ్రాగన్ షోటోకాన్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి కరాటే మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో రాణిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీఎస్ కే డీఎస్ సలహాదారులు వెంకటేశ్వర్లు, మాస్టర్లు అభిలాష్, రాకేష్, సుస్వర తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయంలో రాష్ట్రం అప్పుల పాలు

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ - మహమ్మదాబాద్

బీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లు అధికారంలో ఉండి రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం మండల పరిధిలోని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గాధిర్యాల్,చికర్ల బండ తాండ, ఆముదాల గడ్డ తండా స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు కాంగ్రెస్ కు బ్రహ్మరథం పడుతున్నారని దీంతో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రంజిత్ రెడ్డిని గెలిపించి ఢిల్లీకి పంపించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈనెల 13వ తేదీన జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అన్ని అమలవుతున్నట్లే, ఇటీవల కేంద్రంలో కూడా ఏఐసీసీ ఇచ్చిన 6 గ్యారంటీలు కూడా తప్పకుండా ప్రవేశపెడుతుందన్నారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో 7 లక్షల కోట్లు అప్పుల కుప్పగా చూపి లక్షల కోట్ల రూపాయలు లూటీ చేసి కూతురు తీహార్ జైలుకు వెళ్ళిందన్నారు. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్సి కమతం శ్రీనివాస్ రెడ్డి,టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు,డిసిసి ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కెఎం నారాయణ,మాజీ ఎంపీపీ శాంతి రంగ్య,మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, దిడ్డికాడి గోపాల్,మాజీ సర్పంచ్ రామ్ లాల్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారం రాఘవేందర్ రెడ్డి,ఎంపిటిసి వెంకట రాములు,మోహన్,శ్రీకాంత్ రెడ్డి,బీసీ సెల్ ముకుందం,యాదయ్య,ఈసా,ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగయ్య,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

కింగ్ షోటోకాన్ ఆధ్వర్యంలో వేసవిలో ఉచిత కరాటే శిక్షణా శిబిరం నిర్వహిస్తుండడం అభినందనీయమని డీఎస్పీ పి.వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రం, షాసాబ్ గుట్టలోగల అల్ నూర్ స్కూల్లో కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫ్ డిఫెన్స్ కోసం బాలికలు, మహిళలు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. ఉచిత కరాటే శిక్షణ శిబిరంలో యోగా, కిక్ బాక్సింగ్, బాక్సింగ్ నేర్పిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కరాటే శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, బాలు మహేందర్ నాయక్, అల్ నూర్ స్కూల్ డైరెక్టర్ ఖాజాపాషా,, కరస్పాండెంట్ అహద్ సిద్దిఖీ, ప్రిన్సిపాల్ నాజియ సుల్తానా, హుసాముద్దీన్, సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ముల్ల షాబుద్దీన్, కరాటే శిక్షకురాలు నేహాఫాతిమా , కరాటే విద్యార్థులు చాంద్ పాషా, షరీఫ్, తౌహీద్, నవీన్,సాయిప్రణీత్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త కథా కృష్ణయ్య మాతృమూర్తి అంత్యక్రియల కోసం మాజీ జెడ్పిటిసి బోడ నరేందర్ 5000 రూపాయలు ఆర్థిక సాయం వారి అనుచరుల ద్వారా అందజేశారు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షుడు యాదయ్య నాయకులు శ్రీనివాసులు గౌడ సంఘం డైరెక్టర్ నర్సింలు గౌడ్ నారాయణ రెడ్డి పెంటయ్య రామయ్య కృష్ణయ్య కాలె బాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో మైనార్టీలు కీలకం

- పట్టణ ప్రాంతాలలో ముస్లీంల ఓటర్లు అధికం
- మొదటి నుంచి కాంగ్రెస్ వైపే వారి చూపు
- క్రిస్టియన్లు బీజేపీకి దూరం
- మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్ ఎన్నికల్లో వీరి ప్రభావం అవకాశం







నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మేము గెలిపిస్తే... ముస్లీంలకు ఉన్న రిజర్వేషన్లు తొలగిస్తాం అంటున్న బీజేపీ ఉపన్యాసాలు విని మైనార్టీలు, క్రిస్టియన్‌లు అబద్రతకు గురౌతున్నారు. మూడోసారి గెలిస్తే.. రాజ్యాంగాన్ని మార్చుతామంటున్న బీజేపీ ఇక్కడ ముస్లీంల మనుగడ కొనసాగనిస్తారా... అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధాన నగరాలలో ముస్లీం ఓటర్లు అధికంగా ఉన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో రెండు లక్షల ఏడు వేల ఓటర్లు ఉంటే... ఒక మహబూబ్‌నగర్ శాసన సభ నియోజకవర్గ పరిధిలోనే 64 వేల ముస్లీం ఓటర్లు ఉన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలో లక్షా అరువై ఐదు వేల ఓటర్లు ఉన్నారు. ఒక నాగర్‌కర్నూల్ శాసన సభ నియోజకవర్గ పరిధిలోనే 18000 ఓటర్లు ఉన్నారు.వీటికి క్రిష్టియన్ల ఓట్లను కలిపితే.. ఈ సంఖ్య మరింత అధికం అవుతోంది. ఇప్పటి వరకు నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గానికి 15 సార్లు ఎన్నికలు జరిగితే 9 సార్లు కాంగ్రెస్ గెలిచింది. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 17 సార్లు ఎన్నికలు జరిగాయి. ఐదు సార్లు కాంగ్రెస్ విజయం సాధించింది. ఈసారి ఉమ్మడి జిల్లాలో రాజకీయ పార్టీలకు మైనార్టీ ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇవ్వనున్నారు. ముఖ్యంగా మతతత్వ బీజేపీని ఓడించాలనే ఆలోచనలో మైనార్టీలున్నారు. అయితే ఎన్నికల తర్వాత బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి కేంద్ర మంత్రి మండలిలో ఉంటారనే ప్రచారం జరుగుతోంది.370 ఆర్టికల్ మొదలుకొని రైతుచట్టాల దాకా బీజేపీ వంత పాడింది. ఇప్పుడు వీరిరువులో ఎవరికి ఓటేసినా.. .మైనార్టీలకు బద్రత కరువవుతోంది. అందుకే ఈసారి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మైనార్టీలు చూసే అవకాశాలున్నాయి. ఇక క్రిష్టియన్లుయ సైతం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారు.

ముస్లీంలంతా కాంగ్రెస్ వైపే ఉంటారు.



తెలంగాణలోని ముస్లీంలు, మైనార్టీలు కాంగ్రెస్ వైపు ఉంటారు. ముఖ్యం గా ఎన్నికల తర్వాత బీజేపీ వైపు బీఆర్ఎస్ పోయే అవకాశాలున్నాయి.అందుకే మైనార్టీలు ఆత్మ రక్షణలో పడ్డారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పినా... పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని మట్టి కరిపించి కాంగ్రెస్ పట్టం కట్టడం ఖాయం.

ఓబేదుల్లా కోత్వాల్,
మైనార్టీ కార్పోరేషన్ చైర్మెన్ తెలంగాణ

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మైనార్టీలు కీలకం కానున్నారు. 2018 లో జరిగిన శాసన సభ పార్లమెంటు ఎన్నికలలో మైనార్టీలు అధిక శాతం బీఆర్ఎస్ వైపు ఉన్నారు. మారిన రాజకీయ పరిణాల నేపథ్యంలో ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ వైపు మైనార్టీలు చూస్తున్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వీరు ఎవరిని ఆదరిస్తారో వారే ప్రజాప్రతినిధులుగా గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే వీరిని ఆకట్టుకునేందుకు కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న మైనార్టీలు గెలుపోటములను ప్రభావితం చేసే అవకాశాలున్నాయి. మైనార్టీలతో పాటు క్రిస్టీయన్లు సైతం ఈసారి ఎన్నికల్లో ఓటు ద్వారా బీజేపి దుష్ట రాజకీయాలను ఎండగడతారని పలువురు మైనార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీ,బీఆర్ఎస్ లను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్



నవతెలంగాణ -హన్వాడ

కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలను ఓడిం చాలని, ఇండియా కూటమి అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కే గోపాల్ తెలిపారు. శుక్రవారం హన్వాడ మండలంలోని మును మోక్షం, యారోనిపల్లి తిరుమలగిరి టంకర గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవులు మోడీ పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కరించకుండా ఆదాని అంబానీ ఆస్తులు కూడా పెట్టేందుకు పనిచేశారన్నారు. 10 సంవత్సరాల కాలంలో మోడీ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కులం మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్ని స్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం ప్రైవేటు పరం చేసి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు మళ్ళీ కేంద్రంలో మోడీ ప్రభుత్వం గెలిస్తే ఉద్యోగాలు ఉండవు రిజర్వేషన్లు ఉండవు, రాజ్యాంగాన్ని మార్చి ప్రజాస్వామ్యం లౌకిక విలువలు లేకుండా చేస్తారన్నారు ఉపాధి పని దినాలు పెంచడం లేదని కూలీలకు రోజువారి కూలీ 400 రూపాయలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజా స్వామ్యం కోసం ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లన్నారు. ఆయన గెలుపు కోసం ప్రతి ఒక్కరు గ్రామ గ్రామాన తిరిగి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏ లక్ష్మయ్య, మండల నాయకులు రాములు, బాలయ్య రేకమయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

ఎంపీగా గెలిపించండి మీ సమస్యలన్నీ తీరుస్తాం.



బాలానగర్ : ఎంపీగా గెలిపించండి గ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కోడలు వద్ద సర్వీస్ రోడ్లో తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వంశీ చందర్ రెడ్డి జడ్చర్ల ఎం శాసనసభ్యులు జనంపల్లి అని రుద్‌రెడ్డి రోడ్‌షో ల పాల్గొన్నారు. అనంతరం వంశీ చందర్‌రెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ బంగారం ధరలు తగ్గాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు బాలానగర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ కూడా నిర్మాణం పనులు త్వరలో జరుగుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే జనంపల్లి అనివర్సరీ మాట్లా డుతూ నేను ఉమ్మడి మండలం రంగారెడ్డి గూడెం నివాసినేని మీకెప్పుడు సమస్య నాకు వచ్చి చెప్పాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ వెంకటేశ్వర రెడ్డి కేఎస్ఆర్ వెంకటరెడ్డి మాజీ మండలాధ్యక్షుడు ఆది రమణారెడ్డి నందీశ్వర్ టి లక్ష్మీనారాయణ పలువురు ఉన్నారు.


ప్రతిపక్ష పాత్ర పోషించేది జర్నలిస్టులే: ఎంపీపీ

మిడ్జిల్ : ప్రభుత్వ బాధ్యతలను గౌరవంగా గుర్తుచేస్తూ ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సమాజం కోసం పనిచేస్తూ ప్రజల పక్షాన ప్రతిపక్ష పాత్ర పోషించేది జర్నలిస్టులేనని ఎంపీపీ సుదర్శన్ , జడ్పిటిసి శశిరేఖ బాలు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు అన్నారు. ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సదర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జర్నలిస్టులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు, శ్రీనివాస్ గౌడ్, జగన్ గౌడు సోషల్ మీడియా మండల అధ్యక్షులు భీమ్ రాజ్, బంగారు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

పాలమూరు ప్రజల ఆశలు నెరవేరుస్తా

- కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి పార్లమెంటులో సమస్యలపై నిలదీస్తా
- ఏళ్లతరబడి పరిష్కారం కాని పనులు పూర్తి చేస్తా

వలసల జిల్లా పేరును పేరు మారుస్తాను. పాలమూరు గొంతుకై జిల్లా ప్రజల ఆశలు నెరవేరుస్తాను. ఏళ్లతరబడి పరిష్కారం కాని పనులు వెంటనే పూర్తి చేసేందుకు శాయి శక్తుల కృషి చేస్తాను. ప్రజాస్వామ్య ముసుగులో ఉన్న మత చాందస వాదులను ఎండగట్టండి. ఒక పార్టీ మతం పేరుతో నేరుగా వస్తుంటే మరో గులాబీ దళం మతతత్వ పార్టీకి వంత పాడుతున్నది. అందుకే పార్టీ అంతర్గత విధానాలను పరిశీలించాలి.లౌకిక విధానాలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్‌ను గెలిపించండి. మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న నన్ను భారీ మేజార్టీతో గెలిపించాలని. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయన నవతెలంగాణతో ..ప్రత్యేకంగా మాట్లాడారు.
నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతెలంగాణ : మీరు పాలమూరులో పాదయాత్ర చేసిన సందర్బంగా మీ దృష్టికి వచ్చిన అంశాలు ఏవి ?

వంశీ : నేను కాంగ్రెస్ బలోపేతం కావాలని కోరుతూ.. చేసిన పాదయాత్రలో అనేక అనుభవాలు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతం నారాయణపేట జిల్లాపై బీఆర్ఎస్ పక్షపాత దోరణి ప్రదర్శించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడో సారి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చింది. పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో వలసలకు ఆల వాళ్లంగా మారిన పాలమూరు స్వరాష్ట్రంలోనూ... బాగుపడలేదు. అందుకే సిఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత మక్తల్, కొడంగల్, నారాయణపేట పరిధిలోని భూములకు సాగు నీరు వచ్చే సంఘంబండను పగల గొట్టి నీరివ్వడం చారిత్రాత్మకమని చెప్ప వచ్చు..

నవతెలంగాణ : పాదయాత్ర సందర్బంగా మీకు ఆసక్తికర అంశాలు ఏమి గుర్తుకు వచ్చాయి. ?

వంశీ : ముఖ్యంగా నేను మక్తల్‌లో పాదయాత్ర చేస్తున్న సందర్బల్లో ప్రజలతో మాట్లాడాను...ఓ వికలాంగుడు వచ్చి నాతో అన్న మాటలు ఆశ్చర్యానికి గురిచేశాయన్నా ఇన్నాళ్లకు పాలమూరు బతుకులు మారుతాయన్న నమ్మకం కల్గింది. మన ప్రాంతానికి చెందిన రేవంతన్న సిఎం అయ్యాక మన ప్రాంతానికి చేస్తున్న మంచి చూశాక ఆశలు నిజం అవుతాయనిపిస్తోంది. రేవంతుకు మీరు తోడయితే అభివృద్ధికి అడ్డు ఉండదు. మీరు మాకు అండగా ఉండాలన్న మా గొంతును మీరు ఢీల్లీలో వినిపించాలని బావోద్వేగంతో అన్న మాటలు నన్ను కదలించాయి. నిజమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లయింది. ఒకటయినా మేలు జరగలేదు. కాంగ్రెస్ రాకతో నాలుగు నెలల కాలంలో ఈ ప్రాంతానికి ఐదు వేల కోట్లు ఇచ్చి అభివృద్ధి చేయాలని చేస్తున్నారు. మరో చేవేళ్ల, సిద్ధిపేట మాదిరిగా ఎక్కడా రాజీలేకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నా.

నవతెలంగాణ : పాలమూరులో మీరు ఏమి కోరుకుంటున్నారు ?

వంశీ : పాలమూరులో మార్పు రావాలి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అయితే ఢీల్లీ అధికార పీఠం దక్కితేనే కేంద్ర పరిధిలో ఉండేయ రైల్వే, నవోదయ, పరిశ్రమలు వంటివి వస్తాయి. అందుకే కేంద్రంలో కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని ఇక్కడ నన్ను గెలిపించాలి.

నవతెలంగాణ : పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం పోరాటాలు చేసిన వారే అధికారంలో ఉన్నారు కదా. ఎందుకు చేయలేకపోయారు. ?

వంశీ : ఉద్యమం పేరుతో వలస వచ్చిన నాయకులను ఆదరించిన పాలమూరు మట్టికి నయవంచన ఎదురైంది. 10 ఏళ్లపాటు పెత్తనం చేసిన వారు మన వైపు కన్నెతి కూడా చూడలేదు.10ఏళ్ల తర్వాత కన్నీళ్ల తుడిచే బరోసా మనకు దొరికింది.

నవతెలంగాణ :కాంగ్రెస్ అధికారంలోకి రాగనే మీరు చేసిన అభివృద్ధికి ఏమిటి ?

వంశీ : పదేళ్లుగా ఎదురు చూసిన కొలువులు మనకు ఎదురు వస్తున్నాయి. అధికారంలోకి రాగనే 32 వేల ఖాళీలను భర్తీ చేశాం. ఆడబిడ్డల పేర ఇండ్లు కట్టేందుకు పునాదులు పడుతున్నాయి. అందరికీ రైతు బరోసా రెండు లక్షల రుణమాఫి ఇవ్వబోతున్నాం. అర్హులయిన వారందరికి రేషను కార్డులు, రూ. 4 వేల ఫించను అందించబోతున్నాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయలు డిపాట్ చేయబోతున్నాం.అర్హులయిన యువతకు ఏడాదికి లక్ష ఆదాయం ఉండే ఉపాధికి బరోసా కాంగ్రెస్ ఇస్తోంది.

నవతెలంగాణ : ప్రాజెక్టుల విషయంలో కొత్తవాటిని చిత్త శుద్ధితో పూర్తి చేస్తారా ?

వంశీ : గత పాలకులకు సాగు నీటిని అందించడంలో చిత్త శుద్ధి లేదు. ముఖ్యంగా కాంగ్రెస్ నిర్మించిన కోయిల్‌సాగర్, బీమా, నెట్టేంపాడు, కల్వకుర్తి,జూరాల తప్ప కొత్తగా ఏర్పాటు చేసిందేమి లేదు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డిని మొదలు పెట్టి నిధులు ఖర్చు చేశారు తప్ప పనులు పూర్తి చేయలేదు. మేము అధికారంలోకి రాగానే మక్తల్ నారాయణపేట లిఫ్టుకు నాలుగు వేల కోట్లకు పైగా నిధులు కెటాయించి రైతుల పక్షపాతి అని నిరూ పించుకున్నాం.ఇంకా అనేక అభివృద్ధి పనులు చేసి పాలమూరును దేశంలోనే అగ్రస్థానంలో నిలిబెడుతాం.

నవతెలంగాణ : మీ లక్ష్య సాధనకు కట్టుబడి ఉంటారా ?

వంశీ : 15 ఏళ్లుగా ఎంపీలుగా ఉండి పాలమూరుకు ఒరగబెట్టిందేమి లేదు. ప్రగతి పట్టాలపై పాలమూరును పరుగులు పెట్టిస్తాం. సమస్యలు తీర్చే సంజీవినీలా కృషి చేస్తాను. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక ప్రణాళికతలో పాలమూరు అభివృద్ధి కోసం కృషి చేస్తాను.

దొరల పాలనను సాగనంపి నట్లే మోడీని పంపించాలి

-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబ్ నగర్

గత అసెంబ్లీ ఎన్నికల్లో దొరల పాలనను సాగనంపి నట్లే కేంద్రంలోని మోడి ప్రభుత్వాన్ని సాగనంపాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌కి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ఈ రోజు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో జనరంజకంగా పాలన కొనసాగుతోంది అని, గత పది సంవత్సరాల పాలన అంతా అతలాకుతలమే అని ఆయన మండిపడ్డారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే మన రేవంత్ రెడ్డి కి బలం చేకూర్చినట్లే అని, అయన చెప్పారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజల స్థితిగతులను నాశనం చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అయితే నే ప్రజలకు మేలు చేస్తుంది అని, ప్రజలు కష్టాల్లో భాగం పంచుకుంటుంది, ఎంతటి కష్టమైనా తొలగించే బలం కాంగ్రెస్ పార్టీ కి ఉంటుందని అందుకే ఆ బలాన్ని పెంచేందుకు మనమంతా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ,టిప్ పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, సిజే బెనహర్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి'

నవతెలంగాణ- మిడ్జిల్



కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఇబ్బం దులు పడుతున్నారని ఇచ్చిన హామీలు అమలు చేయ కుండా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఓట్లు ఎట్లా అడుగుతారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, జెడ్పిటిసి శశిరేఖ బాలు, ఎంపీపీ సుదర్శన్ అన్నారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి మద్దతుగా మండలంలోని కొత్తూరు, వెలుగోమ్ముల,చిల్వేరు, మల్లాపూర్,బోయిన్ పల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన మన్యం శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుటకపు హామీలుఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇచ్చినామీలను అమలు చేయకుంటే రాబోవు రోజుల్లో ప్రజలతో కలిసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. 500 సిలిండర్ ,ఉచిత కరెంట్ నిరుద్యోగులుకు 4000 ఇవన్నీ 100 రోజుల్లో నె అమలు చేస్తాం అని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని మళ్ళీ మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ జిల్లా జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు బంగారు, సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రాజ్,సీనియర్ నాయకులు జంగారెడ్డి, జైపాల్ రెడ్డి, నారాయణ్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, నర్సింహా రెడ్డి, వెంకటయ్య,శ్రీనివాస్ గుప్త,నవీన్ చారి, దశరతం, సత్యం,సాయిలు,రఘుపతి రెడ్డి,కృష్ణయ్య, రాములు, బాలస్వామి, గోపాల్, సురేష్, సత్యం,తిరుపతి రెడ్డి, భాస్కర్ చారి, జగన్ గౌడ్, తిరుపతయ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు భవనాలు లేకపోతే అది నాకే అవమానం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహిళా సంఘాల సభ్యులు ఎక్కడో చెట్ల కింద కూర్చుని మీటింగ్ లు పెట్టుకుంటే అది నాకు అవమానమని, అందుకే ప్రతి మహిళా సంఘానికి భవనాలు నిర్మించి ఇచ్చే భాధ్యత నాదే అని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. రాములు యాదవ్, 35 వ వార్డు కౌన్సిలర్ జాజి మొగ్గ నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కుల మతాలకు అతీతంగా మహబూబ్ నగర్ జిల్లా ను మనం అభివృద్ధి చేసుకొనే అవకాశం 70 సంవత్సరాల తర్వాత మనకు ఆ భగవంతుడు ఇచ్చాడని రేవంత్ రెడ్డి రూపంలో మనకు ఆ అవకాశాన్ని మనం వినియోగించుకోవాలని , రేవంత్ రెడ్డి గారు ఇప్పుడు మన పార్లమెంటు నియోజకవర్గానికి ఇంచార్జ్ గా ఉన్నారు కాబట్టి ఆయనకు బాసటగా నిలిచి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించి రేవంత్ రెడ్డి గారికి బహుమతి గా ఇద్దామని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.మన పిల్లల భవిష్యత్తు కోసం మన పాలమూరు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీచంద్ రెడ్డి ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి సతీమణి ఆశ్లేష వంశీచంద్ రెడ్డి, రాములు యాదవ్, జాజిమొగ్గ నర్సింహులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బుద్దారం సుధాకర్ రెడ్డి, విజయ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు ఘన సన్మానం

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డ్ కు చెందిన నందిపేట సర్వేష్,నిర్మల గార్ల ఇద్దరు కూతుర్లు వైశలి - 10 క్లాస్ ఫలితాల్లో 9.7 మార్కులతో స్కూల్ టాపర్,గా నిలవగా వారి చిన్నకూతురు వైష్ణవి - ఇంటర్ ఫలితాల్లో 963 మార్క్ లు సాధించి నందుకుగాను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్వయానా వారి ఇంటికి వెళ్లి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో బురమోని రాములు యాదవ్, రంజిత్ కుమార్, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా వంశీ చంద్ రెడ్డికి మద్దతుగా ముస్లిం మైనార్టీ



అమరచింత: మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా వంశీ చందు రెడ్డికి ముస్లిం మైనార్టీలు మద్దతు పలుకుతున్నామని శుక్రవారం అమర చింత మండల కేంద్రంలోని ముస్లింలు కరపత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీ చందు రెడ్డి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తామని ముస్లిం మత పెద్దలు అయూబ్ ఖాన్, కాశీం, తౌఫిక్ లు తెలిపారు. మండల పరిధిలోని ముస్లిం మైనార్టీలను కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని పిలుపునిస్తూ ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు మెకానిక్ సయ్యద్, అక్బర్, మైనుద్దీన్, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

వనపర్తి : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నుండి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. అత్యవసర సేవల సిబ్బంది, పోలింగ్ రోజున ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఐ.డి. ఓ.సి. లో ఫెసిలిటేశన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు మొత్తం 8 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు సాయంత్రం వరకు 240 మంది ఉద్యోగులు తమ ఓటు ను పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. హోమ్ ఓటింగ్ ద్వారా మొదటి రోజు దివ్యంగుల 40 మంది, 85 సంవత్సరాలు వయస్సు దాటిన ఓటర్లు 75 మంది వెరసి 115 మంది హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షించారు.

రాహుల్ గాంధీ సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ - పెబ్బేరు

మే నెల 5వ తేదీన ఎరవల్లిలో నిర్వహించే ఎంపీ ఎలక్షన్ ప్రచారం బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లురవి ఎన్నికల ప్రచారంలో భాగంగా మే నెల 5వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎరవల్లిలో ఏర్పాటు చేసే రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం.ఈ భారీ బహిరంగ సభకు ఉమ్మడి మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు అందరూ భారీ ఎతున పాల్గొనాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీరంగాపురం మండల ప్రెసిడెంట్ చిన్న గౌడ్, పెబ్బేరు టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్వాల సాయి తేజ గౌడ్, 7వ వార్డు కౌన్సిలర్ ఎలా స్వామి, టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జాంగిర్,యూత్ కాంగ్రెస్ మండల్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ నాయుడు, షోయబ్,షకీల్ పాల్గొన్నారు.

విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి

- ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ వనపర్తి

దేశ ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా 2వ రోజు నిర్జీవం-జీవ పరిణామం అనే అంశం పై జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు బి.శ్రీనివాసులు, వివిధ రాజకీయ పార్టీలు-సీపీఎం విశిష్టత అనే అంశంపై క్లాస్ ను ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రస్తుత రాజకీయాలు మలినమయ్యాయని, రాజకీయ అవినీతి పెరిగిందని, ప్రజా సమస్యలు మరిచి దోపిడీకి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశ ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది,జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, సాయి,భరత్, నిలోత్పల్,శివ తదితరులు పాల్గొన్నారు.

5న ఎర్రవల్లిలో బహిరంగ సభ

నవతెలగాణ - వీపనగండ్ల

గద్వాల జిల్లా ఎర్రవల్లిలో 5వ తేదీన జరిగే కాంగ్రెస్ ఎన్నికల ప్రచార బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపిటిసిల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎర్రవల్లిలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ప్రియతమ నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి,రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పలువురు హాజరవుతున్నారు. ఆదివారం సా,యంత్రం నాలుగు గంటలకు నిర్వహించే బహిరంగ సభకు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున హాజరై ఎన్నికల ప్రచార బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- ఆత్మకూరు

పట్టణం , గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం కొనసాగి ంచారు.ఈ సందర్భంగా చల్ల వంశీ చంద్ రెడ్డి గారికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేవరపల్లి గ్రామంలో నియోజకవర్గం యువజన సంఘం నాయకులు తులసిరాజు ,గ్రామ అధ్యక్షుడు గోవర్ధన్, ఎంపిటిసి సోమాజి, చిన్న కురువన్న, శేఖర్, తిరుపతయ్య ,వెంకటయ్య, సతీష్ ,గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. పోలింగ్ బూత్ నెంబర్ 210 ,211 నందు మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా ,దామోదర్, రామ లక్ష్మారెడ్డి, వెంకట నర్సింగ్ రావు ,పోలింగ్ బూత్ నంబర్ 228, 229 నందు మాజీ ఎంపీపీ గంగాధర్ గౌడ్, రవికాంత్, పుల్లరి గణేష్, అదేవిధంగా శివాజీ నగర్, పదో వార్డు నందు మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి రఫీక్ ,గోపాల్ యాదవ్ ,నిరంజన్ ,తదితరులు ప్రచారాన్ని నిర్వహించారు.

దేవరపల్లి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నాగాన్న, అధ్యక్షులుగా బి దావీదు, ఉపాధ్యక్షులుగా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శిగా డి గోవిందు, సహాయ కార్యదర్శి బలరాం, నాగన్న ,కోశాధికారి నాగరాజు, ప్రచార కార్యదర్శిలు రాజు, దువ్వగడ్డ లక్ష్మన్న ,కమిటీ సభ్యులు నిరంజన్ ,విష్ణు, గుడిసె అంజి ,భాస్కర్, శేఖర్, తిరుపతయ్య ,ఆంజనేయులు, విజేయ్ లను ఎన్నుకున్నారు.కార్యక్రమానికి జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఏనుముల కురుమయ్యల్లి గ్రామ మాజీ, మండల అధ్యక్షులు కురుమూర్తి, భరత్, ఉన్నారు.

ఘనంగా అతుల్ కుమార్ వర్ధంతి

నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణములు గురువారం గాంధీచౌక్ నందు అఖిల్ కుమా రు వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివి ధ వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అనారో గ్యంతో ఉత్తరప్రదేశ్ లక్నో లో హాస్పిటల్లో3-మేబి2024 ఉదయం మరణించారు.వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోనివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాబర్ట్ జిల్లా కమిటీ నాయకుడు ఆర్ ఎన్ కుమార్ ,అమరచింత తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీహరి, దళిత హక్కుల పోరాట జిల్లా నాయకులు రవీందర్, జూరాల జిల్లా నాయకుడు పాల్గొన్నారు జోహార్లు అర్పిస్తూ నీ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని అన్నారు.

మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్

నవతెలంగాణ - వీపనగండ్ల

మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మత రాజ్యం వద్దు, ప్రజాస్వామ్య హద్దు, బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దామని పుస్తకాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరారు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు



పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఎమర్జెన్సీని మించిన నియంత పోవడం జరిగిందన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు మీద దాడి చేస్తుందన్నారు. మతం పేరుతో రాముడు పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తుందన్నారు. ఈసారి మళ్లీ అధికారం లోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి మత రాజ్యాన్ని స్థాపించాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల్లో మోడీని గద్దె దించడం ద్వారా దేశాన్ని కాపాడుకుందాం అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న అన్ని పోరాటాలకు సీపీఐ(ఎం) ముందుండి ఉద్యమం చేయడం జరుగుతుందన్నారు.దాని మిత్రపక్షాలుగా ఉన్నటువంటి వారిని కూడా ఓడించాలన్నారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ బాషా శాంతమ్మ ,మురళి మండల కమిటీ సభ్యులు బి కృష్ణయ్య, బాల గౌడ్ నాగరాజు, సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, ఖాజా హుస్సేన్ ,రవి, ప్రసాద్ ,నిరంజన్ ,తదితరులు పాల్గొన్నారు.

ఎం డి మౌలాలి ఆశయాలు కొనసాగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు

వీపన గండ్ల: ఎండి మౌలాలి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల, ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో గురువారం రాత్రి కామ్రేడ్ ఎండి, మౌలాలి 3 వ వర్ధంతి సభను సీపీఐ(ఎం) గ్రామ కన్వీనర్ ఎండి మహబూబ్ పాషా అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ ఎండి, మౌలాలి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు తో పాటు గ్రామ కన్వీనర్ ఎండి మహబూబ్ బాషా పార్టీ సీనియర్ నాయకులు వెంకటస్వామి, పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ మౌలాలి కరోనా బారిన పడి చికిత్స పొందుతూ చికిత్స మృతి చెందడం జరిగిందన్నారు . యువజన సంఘం, పనిచేస్తూ పార్టీ కోసం కృషి చేసేవాడు అని అన్నారు. పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని, భూస్వాములకు, పట్వారిలకు, పెత్తందారులకు, దొరలకు వ్యతిరేకంగా పోరాడే వారన్నారు. పార్టీ గ్రామంలో పేదలకు భూములు పంచాలని పిలుపు ఇవ్వడంతో, భూ పోరాట కార్యక్రమంలో పాల్గొని పేదలకు భూములు పంచారా అని గుర్తు చేశారు. పార్టీ అభివృద్ధి కోసం, నిరంతరం కృషి చేసేవారని కొనియాడారు. వారు లేని లోటు పార్టీకి తీరని లోటు అని అన్నారు. కామ్రేడ్ మౌలాలి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ, పేద ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. అధికారంలోకి రాకమందు, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పి, వె య్యలేదన్నారు. రైతులకు



గిట్టుబాటు ధర చేయడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్లో నిధులు తగ్గించి , ఉపాధి పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కూలీలకు, ఉద్యోగస్తులకు వేతనాలు సరిగా అందించడం లేదన్నారు. మతోన్మాదాన్ని పెంచిపోషిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓడించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కన్వీనర్ ఎండి మహబూబ్ పాషా, సీనియర్ నాయకులు ఎం, వెంకటస్వామి, రవి ప్రసాద్, కాజా హుస్సేన్, ఎండి మౌలాలి, కె వెంకటేష్, మహబూబ్ సాని, షాజహాన్ , అసరుద్దీన్, కుమ్మరి బిచ్చన్న, మద్దం శీను, వెంకటయ్య, నడిపి కాజా, చిన్న కాజా, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

అదనంగా 380 బ్యాలెట్ యూనిట్లు సిద్ధం

- సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించిన ఎన్నికల అధికారి

నవతెలంగాణ- వనపర్తి

నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినందున అదనంగా 380 బ్యాలట్ యూనిట్లను ర్యాండమైజేషన్ పూర్తి చేసి వనపర్తి సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీయం గోదాం నుండి రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో అదనపు బ్యాలట్ యూనిట్లను క్లోజ్డ్ కంటైనర్ లో పోలీస్ భద్రతతో చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్ కు తరలించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్న నేపథ్యంలో అదనపు బ్యాలట్ యూనిట్ లు పెట్టవలసిన అవసరం ఏర్పడిందని తెలిపారు. జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి యం. నగేష్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, భాజపా ప్రతినిధులు దాసరాజు ప్రవీణ్, సీపీఐ(ఎం) ప్రతినిధి పరమేశ్వరాచారి, తెదేపా ప్రతినిధి శంకర్, బీఆర్ఎస్ ప్రతినిధి జమీల్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి మన్నె అలుపెరుగని కృషి చేసిండు

- బిజెపి,కాంగ్రెస్ వస్తె అవినీతికి ఆరాటం
- జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ - మదనాపురం

మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజల సంక్షేమం కోసం మన్నె శ్రీనివాస్ రెడ్డి అలుపెరుగని కృషి చేశారని జెడ్పీటిసి మహానంది కృష్ణయ్య యాదవ్ తెలిపారు.మండలంలోని అజ్జకోలు గ్రామంలో శుక్రవారం నాడు ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.బిజెపి,కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు వారి గెలుపుకోసం ఆరాటం చెందుతున్నారు కానీ గెలిస్తే అవినీతికి పాల్పడి ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తారన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి సొంత కల్వకుర్తిని పట్టించుకోకుండా ఢిల్లీలో మకాం వేసి రెండున్నర యేండ్ల తరువాత ఎంపీ కావాలని కాంగ్రెస్ అధికారాన్ని చూసుకొని తాపత్రయ పడుతున్నట్లు వెల్లడించారు.బిజెపి అభ్యర్థి అయితే మతాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడుగుతున్నారన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం అదిక ధరలను పెంచడంతో పాటు అల్లర్లు సృష్టిస్తూ కార్పొరేట్ శక్తులకు దేశ ఆర్థిక మాంద్యాన్ని అప్పనంగా అప్పజెప్పి ప్రజల నెత్తిన టోపీ పెట్టారని గుర్తు చేశారు.ఆరు గ్యారంటీను అమలు చేయడానికి చేతకాని రేవంత్ సర్కారుకు ముందు ముందు ఏది చేతకాదన్నారు. ఏమి ఆశించకుండా ప్రజల కోసం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎంపీగా కొనసాగుతూ నిరంతరం పార్లమెంటులో ప్రజల అవసరాల కోసం గొంతుక అయ్యి ఎన్నో నిధులతో అభివృద్ధి చేశారని సూచించారు.అలాంటి ప్రజల మనిషి మన్నెకు అమూల్యమైన ఓటును వేసి మళ్లీ ఎంపీగా గెలిపించాలని కోరారు.అదేవిదంగా మదనాపురంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,కొన్నూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి జయంతమ్మ అధ్వర్యంలో నాయకులు ప్రచారం చేసి ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మదనాపురం, అజ్జకోలు, కొన్నూర్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,శాంత మూర్తి ,అచ్యుతా రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు నాగరాజు, నాయకులు ఎద్దుల లక్ష్మన్న, మనోజ్ కుమార్,సవరన్న,శ్రీనివాసులు,బోయిని శ్రీనివాసులు, వడ్డే శ్రీను,చరణ్,అశోక్,చికెన్ రాములు,దేశీ రమేష్ పాల్గొన్నారు.

కేంద్రంలో ప్రజాపాలనను తీసుకొద్దాం

- బిజెపి బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించండి
- పెబ్బేరు మండలంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ - పెబ్బేరు

తెలంగాణలో ఏ విధంగా అయితే ప్రజా పాలన తీసుకొచ్చాము కేంద్రంలో కూడా ప్రజా పాలన తీసుకొద్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో నాగర్కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ మల్లు రవి ని గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. పట్టణంలో మెగా రెడ్డి ప్రచారానికి జన ప్రభంజనం కనిపించింది. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని ఓడించి ప్రజాపాలనను ప్రజల సహకారంతో తీసుకొచ్చామని, ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా మల్లు రవిని గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసి ప్రజాపాలన తీసుకొద్దామని ఓటర్లను అభ్యర్థించారు. గత పదేళ్లలో కేంద్రంలో నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదని, తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉంటే అభివృద్ధి సులభం అవుతుంది అన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేసి ప్రజాపాలనను కొనసాగిస్తుందన్నారు. పెబ్బేర్ పట్టణంతోపాటు మండలంలోని యాపర్ల, గుమ్మడం తాండ, చిన్న గుమ్మడం, గుమ్మడం, తిప్పాయపల్లి, అయ్యవారిపల్లి, పాత పల్లి గ్రామాలలో మెగా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెగా రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి అనూహ్యస్పందన లభించింది. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ రవీందర్ నాయుడు నాయకులు సాయి చరణ్ రెడ్డి, వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, రామచంద్రారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రమణ, సత్యనారాయణ రెడ్డి, సాయి గౌడు, జగదీశ్వర్ రెడ్డి, సత్యం నాయుడు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

నవతెంలగాణ - ఆత్మకూర్

మండల పరిధిలోని బాలకిష్టపురం గ్రామం దగ్గర గల ఆంజనేయస్వామి ఆలయంలో మక్తల్ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాసరెడ్డినికి మద్దతుగా గ్రామంలో ప్రచార నిమిత్తం అంజనేయస్వామి గుడిలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇటి కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్,జడ్పిటిసి శివరంజని, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు,వైస్ ఎంపీపీ కోటేశ్వర్,కౌన్సిలర్ రామకృష్ణ,నాయకులు వీరేశలిం గం,విష్ణువర్ధన్ రెడ్డి ,మోసిన్, అనిల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు పట్టణంతోపాటు పలు గ్రామాలలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాగర్ కర్నూల్ టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. పురపాలక కేంద్రంలో కౌన్సిలర్ ఎల్లారెడ్డి సీనియర్ నాయకులు విశ్వరూపం పారిశుద్ధ్య కార్మికుల తో పాటు చెత్తను శుభ్రం చేశారు. గ్రామాల్లో ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్ర స్వామి వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి నాయకులు పెద్దింటి వెంకటేష్ వనం రాములు ఎద్దుల సాయినాథ్ దిలీప్ వేణు రాము మజీద్ తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డి వాము ,మామిడి తోట దగ్ధం

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు మండల పరిధిలోని వీరరాఘవపురం గ్రామానికి చెందిన కే నరేష్ యొక్క గడ్డివాములు తన సొంత పొలంలో మామిడి తోటలో గడ్డివాములు వేయ డం జరిగింది. గురు వారం మధ్యాహ్నం ఆకస్మి కంగా మంటలు రావడంతో గమనించిన పొలం సభ్యులు వెంబడే ఆత్మకూరు పట్టణంలోని ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ వెళ్లి మంటలు ఆర్పడం జరిగింది. ఇట్టి ప్రమాదంలో ఒక గడ్డివాము మరియు మామిడి తోట దగ్ధమైనట్లు, వీటి అంచనా దాదాపు రెండు లక్షల వరకు ఉంటుందని బాధితుడు నరేష్ పేర్కొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యం

- పిచికారి చేయించిన డాక్టర్ భవాని రెడ్డి

నవతెలంగాణ- మదనాపురం

జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ భవాని రెడ్డి తెలిపారు.గత కొన్ని రోజుల నుండి రామన్పాడ్ గ్రామంలో తీవ్ర జ్వరాలు,కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగుల కోసం శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారికి చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని ఆయా వీదులలో ఇండ్ల దగ్గరకు వెళ్ళి దోమల నియంత్రణకు పిచికారి చేయించారు.అనంతరం ఇండ్ల ముందు తొట్టిలను,నీటి సంపులను పరిశీలించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ముజాఫర్,డాక్టర్ రతన్, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

ఓటు సంబరంలో దివ్యాంగులు వయోవృద్ధులు

- ఇంటి దగ్గరే ఓటు వేయడం ఆనందమంటున్న ఓటర్లు

నవతెలంగాణ వనపర్తి : పోలింగ్ కేంద్రాలకు వెళ్ళలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు, వయోవృద్ధులకు తమ ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించినందుకు సంబరపడుతున్నారు. 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రానికి వెళ్ళలేని వారికి ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హోమ్ ఓటింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ హోమ్ ఓటింగ్ నిర్వహిం చాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో మే, 3వ తేది నుండి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అయింది. శుక్రవారం నుండి ప్రారంభమైన ఈ ప్రక్రియ మే 8వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. హోమ్ ఓటింగ్ కు మొత్తం 269 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ సజావుగా ఇంటి వద్దనే ఓటు వేసే విధంగా జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మొత్తం 8 పోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి హోమ్ ఓటింగ్ కలిగి ఉన్న 7 మండలాల్లో ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ఓటు వేయించే విధంగా రోజు వారి రూట్ మ్యాప్ లను సిద్ధం చేయించారు. మే 3 నుండి మే, 8 వరకు హోమ్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది.

ఇంటి వద్దనే ఓటు వేసినందుకు చాలా సంతోషం
ఎన్నికల కమిషన్ కు ధన్యవాదాలు - మాధవి (దివ్యాంగురాలు)

శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ వార్డు నెంబర్ 18 లో నివాసముంటున్న మాధవి భర్త పేరు శివాజీ దివ్యాంగురాలు హోమ్ ఓటింగ్ సిబ్బంది తన ఇంటి వద్దకు వచ్చి ఓటు వేయించుకొని పోవడం పై సంతోషాన్ని వెలిబుచ్చారు. తాను నడవలేనని కనీసం కుర్చీలో సైతం కుర్చోలేనని అన్నారు. నాకు ఓటు ఉన్నా ఓటు వేయాలని బాధ పడేదనీ కానీ ఎన్నికల కమిషన్, జిల్లా యంత్రాంగం చొరవతో ఈ రోజు నాకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేశానని సంతోషం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనేది తన అభిమతమని పేర్కొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com



బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెంట్లవెల్లి, జటప్రోలు, గోపులాపూర్, కొండూరు, సింగవరం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు మాట్లాడారు. మతతత్వ బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పోకడలతో పోతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం లౌకిక విలువల మీద దాడి చేస్తుందన్నారు. మతం పేరుతో రాముడి పేరుతో ప్రజలను దృష్టి మళ్లిస్తున్నారన్నారు. ఈసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి మత రాజ్యాన్ని స్థాపించాలని ప్రయత్నిస్తుందన్నారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఏ యొక్క హామీని అమలు చేయకపోగా ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీని పాతాళంలోకి పాతి పెట్టాలన్నారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని కాంగ్రెస్‌తో కలిసి సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. చెప్పింది చేయలేక దేవుని అడ్డం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్న బీజేపీ నాయకులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం సీపీఐ(ఎం) కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం)త జిల్లా నాయకులు డి.ఈశ్వర్, మండల నాయకులు హనుమంతు, శ్రీనివాసు, శాఖ కార్యదర్శిలు తిమ్మస్వామి, శ్రీను, శివ, శంకరు, రవి, సీపీఐ(ఎం) నాయకులు ఎల్లస్వామి, రాము, లక్ష్మయ్య, సురేష్, పెంటయ్య రాజు, గోవిందు, చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వానికి ప్రజలే పట్టం కట్టాలి

- డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతి రెడ్డి



ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన నిలబడుతున్న కాంగ్రెస్ ప్రభు త్వానికి ప్రజలే పట్టం కట్టాలని డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం ముచ్చర్లపల్లిలో జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, జననేత జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ డీసీసీ ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతి రెడ్డి, ముచ్చర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దార జంగయ్య, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, ముచ్చర్ల ధర్మేందర్ రెడ్డి, మారుపాకుల రాఘవేందర్ గౌడ్, కుడుముల రవీందర్ రెడ్డి, నాగరాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, చెన్నయ్య, శ్రీశైలం, రాజు, ఆంజనేయులు, వెంకటయ్య మల్లయ్య, రాధాకృష్ణ, లవకుశ, రమేష్, వెంకటేష్, శ్రీను, ఆంజనేయులు, విష్ణు, చెన్నయ్య, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బచ్చిరెడ్డి, నితీష్ గౌడ్, బాల్ నాగయ్య, దశరథం, పరమేష్, గణేష్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించండి

- పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్



అచ్చంపేట : త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఎంపీగా గెలిపించండి మీ సమస్యలపై ఢిల్లీలో మీ గళం అవుతానని పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అమ్రాబాద్ మండల కేంద్రంలో మాల సోదరుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, 4 నెలల కాంగ్రెస్ పాలనలో రైతులకు, ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే వారికి తోడుగా ఉంటున్నానని, ఈ ప్రాంతంలో చదువుకున్న వ్యక్తిగా మీ అందరి అభిమానాలు ఉండాలన్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ మన అందరి ముందుకు పార్లమెంట్ ఎన్నికల్లో వస్తున్నాయి. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎన్నికల ఇంచార్జ్ నవీన్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా సమన్వయకర్త అభిలాష్ రావు, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు చెన్నకేశవులు, పదర జడ్పీటీసీ రాంబాబు నాయక్, నాయకులు వెంకటేష్, రాంచందర్, శంకర్ మాదిగ, శ్రీను, మల్లేష్, తదితరులు ఉన్నారు.

శాంతి భద్రత చర్యలు చేపట్టాలి : ఎస్పీ

- పోలీస్ స్టేషన్ - పోలింగ్ బూత్ పరిశీలన



బల్మూరు : ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భదత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కొండనాగుల జూనియర్ కళాశాలలో ఉన్న పోలింగ్ బూతులు ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ బూతుల ఏర్పాట్లను ఎలాంటి అరకుర వసతులు లేకుండా అన్ని వసతులు కల్పించేలా చూడాలన్నారు. సమస్యాత్మక గ్రామాలలో కట్టదుటమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని పోలిశెట్టిపల్లి, కొండనాగుల, బలమూరులలో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేశారు.కార్యక్రమంలో ఎస్సై బాలరాజు, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రవీందర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

చినుకు పడితే చీకటే..

- కాంసానిపల్లి ఫీడర్‌పై దృష్టి సారించండి సారూ

ఉప్పునుంతల : నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కాంసానిపల్లి ఫీడర్‌పై విద్యుత్‌శాఖ అధికారులు చిన్న చూపు చూస్తున్నారు. ఎన్నో ఏళ్ల కిందట ఉప్పునుంతల నుండి కాంసానిపల్లి, తిర్మలాపూర్, గట్టుకాడిపల్లి, కాంసానిపల్లి తాండ, రంగంపేట గ్రామాలకు ఈ ఫీడర్‌ను ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభాలు, తీగలు శిథిలావస్థకు చేరాయి. ఈ ఫీడర్‌పైనే అధిక లోడు ఉండటంతో చిన్నపాటి కారణాలతో తరుచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ఉప్పునుంతల సబ్‌స్టేషన్ నుండి కేవలం 3 నుండి 5కి.మీల దూరంలో ఉన్న గ్రామాలకు వివిధ మరమ్మతుల కారణంగా 24గంటల విద్యుత్ ను సరఫరా చేయలేకపోతున్నారు. తీగలపై పిట్ట వాలినా.. చిన్నపాటి గాలి దుమారం, ఉరుములు, మెరుపులు, చిరు జల్లులు పడినా.. విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతోంది. ప్రతి రోజుకు 10సార్లైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతోంది. దీనికి తోడు అప్పుడప్పుడు లైన్‌క్లియర్లు తీసుకుంటున్నారు. అప్రకటిత విద్యుత్ కోతలూ అధికంగానే ఉన్నాయి. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలుమార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గింది. ప్రస్తుత వేసవిలో 43డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండటం.. విద్యుత్ సరఫరాలో అంత రాయం కల్గడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. లో ఓల్టేజీతో కనీసం ఫ్యాన్లు, కూలర్లు పని చేయని పరిస్థితి ఉందని, ఈ ఫీడర్‌పై పలు మార్లు విద్యుత్‌శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, విద్యుత్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వినియోగదారులు, రైతులు ఆగ్రహం చెందకముందే విద్యుత్‌శాఖ అధికారులు మేల్కొని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అనారోగ్యంతో అంగన్వాడీ టీచర్ మృతి



ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం లక్ష్మాపూర్(పి.జి) గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఏ.లక్ష్మమ్మ(50) గురువారం రాత్రి 11గంటల సమయంలో అనారోగ్యంతో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.

మాదకద్రవ్యాల వాడుకం నిషేధం పోస్టర్ విడుదల : ఎస్పీ



నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో డీసీఆర్బీ డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో మదక ద్రవ్యాల వాడుకం నిషేధం పోస్టర్లను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ విడుదల చేశారు. అలాగే బస్టాండ్ లోని ఒక పిల్లర్‌కు మాదకద్రవ్యాల నిషేధం పోస్టర్‌ను డీఎస్పీ శ్రీనివాసులతో కలిసి అంటించారు. అనంతరం 'గంజాయి, కల్తీకల్లును నిర్మూలిద్దాం.. మన సమాజాన్ని కాపాడుకుందాం'మని బస్టాండ్‌లోని ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా జాగ్రత్తపడాలన్నారు. ప్రస్తుత సమాజంలోని 14, 15, 16 ఏండ్ల పిల్లలు గంజాయిలకు అలవాటు పడి, పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నారని, మా దగ్గరికి చాలా మంది తల్లిదండ్రుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అందుకోసం తల్లిదండ్రులు జాగ్రత్త పడి, తమ పిల్లలను ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ సత్యనారాయణ, సీఐ ఉపేందర్, నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య, ఎస్సై గోవర్ధన్‌లతోపాటు దాదాపు 100మంది సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పోటీ అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

- పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

నవ తెలంగాణ-కందనూలు

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లతో, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం, ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనలు, సీ-విజల్ యాప్, సువిధ యాప్, గురించి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వివరంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఈ నెల 3 నుండి 8 వరకు హోమ్ ఓటింగ్ నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. దీనిలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో హోం ఓటింగ్ ఓటర్లు మొత్తం 546 మంది ఉన్నారు. వీరిలో సీనియర్ సిటిజన్స్ 228 మంది, దివ్యాంగులు 259 ఓటర్లు, అత్యవసర సేవలకు సంబంధించిన ఓటర్లు 59మంది ఉన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియను చేపట్టడానికి 33 రూట్లను ఫ్రేమ్ చేసినట్లు 22 బృందాలు హోం వోటింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నట్లు తెలిపారు. హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకుని అర్హత పొందిన ఓటర్లు వారికి సూచించబడిన తేదీలలో ఇంటి వద్ద అందుబాటులో ఉంటూ, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. హోమ్ ఓటింగ్ కోసం ఇంటి వద్దకు వచ్చే బృందాలకు సహకరించాలని కోరారు. పార్లమెంటు సెగ్మెంట్‌లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 546 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సదుపాయాన్ని వినియోగించుకోనున్నారని వివరించారు. ఒక్కో బృందంలో పీఓ, ఓపీఓ, మైక్రో అబ్జర్వర్‌తో పాటు వీడియో గ్రాఫర్, పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి గోప్యతను పాటిస్తూ, పారదర్శకంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. పార్లమెంట్ సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు, సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందన్నారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలకు, సమావేశాలకు సువిధలో లాగిన్ అయితే నిబంధన లోబడి



వెంటనే అనుమతులు, మంజూరు వస్తుందన్నారు. సువిధ యాప్ ద్వారా వస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేసేలా చొరవ చూపనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ఖర్చు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లు తప్పకుండా మెయింటెన్ చేయాలని ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమను నేరుగా సంప్రదించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం-12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్‌లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఎంసీఎంసీ ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేలా డబ్బు, మద్యం పంపిణీ పై ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్‌టీ తనిఖీలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. సువిధ పోర్టల్‌లో నమోదుపై రాజకీయ పార్టీల వారికీ అవగాహన కలిపించామని, ఎంసీసీ నియమ నిబంధనలు పాటించేల చర్యలు తీసుకోవాలన్నారు. అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు.

రైతులకు ఎరువుల కొరత రానివ్వదు : కలెక్టర్



జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువుల కొరత రానివ్వకుండా డీలర్లు, దుకాణదారులు తమ వద్ద ఎరువుల స్టాకును అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రానున్న వర్షాకాలానికి జిల్లాలోని రైతులకు ఎరువుల కొరత లేకుండా దుకాణదారులు డీలర్లతో జిల్లాస్థాయి ఎరువుల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలానికి రైతులకు ఎరువుల కొరత రాకుండా జిల్లాస్థాయి ఎరువుల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైన మేరకు నిల్వలను అందుబాటులో ఉంచాలన్నారు. 2024-25 సంవత్సరానికి లక్షా ముప్పై వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. సంవత్సరంలో రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేకుండా, నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించలని ఎరువులు, పోస్ మెషీన్ల ద్వారానే అమ్మాలని తెలిపారు. కంపెనీలు 60శాతం యూరియా, ఎరువులను మార్క్‌ఫెడ్‌కు ఇవ్వాలని, 40శాతం యూరియా, ఎరువులు ప్రైవేటు డీలర్లకు ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు ముఖ్యంగా యూరియా కొరత రాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ డీలర్లు రైతులకు నాణ్యమైన ఎరువులు ఎమ్మార్పీ ధరలకు మించకుండా అమ్మాలన్నారు. జిల్లాలోని 450 ఎరువుల దుకాణాలు నియమాలకు లోబడి పని చేయాలన్నారు. ఆదేశాలు పాటించని డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. ఏవోలు వారికి నిర్దేశించిన 240 ఎరువుల నమూనాలు తీసి ఎరువుల నాణ్యత పరీక్ష కొరకు హైదరాబాద్‌కు పంపాలన్నారు. జిల్లాలోని ఏడిఏలు, ఏవోలు ఎరువులకు సంబంధించిన కార్యక్రమాలు ఎటువంటి ఆలస్యం చేయకూడదని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసు కుంటామన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా కార్యాలయం అధికారులు, మార్క్ ఫెడ్ అధికారి, ఎరువుల కంపెనీల మార్కెటింగ్ అధికారులు, జిల్లాలోని ఎరువుల హోల్ సేల్ డీలర్లు, పాల్గొన్నారు.

మల్లు రవి గెలుపుకై బాణాలలో ప్రచారం



నవతెలంగాణ - బల్మూరు

మండలంలోని బాణాల గ్రామంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించగా, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ శుక్రవారం ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో తిరు గుతూ, ప్రచారంలో మల్లు రవి గెలిపే ధ్యేయంగా అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు శాయశక్తుల పని చేస్తున్నందుకు ఆయన ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నట్టు ఆయన తెలిపారు. మండలంలోని బాణాల గ్రామ ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ వైపే తాము మద్దతు తెలుపుతున్నట్లు మెజారిటీగా తమ అభిప్రాయాలను తెలిపారు వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో అధిక సంఖ్యలో చేరుతున్నారని ఆయన చేరిన వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ గౌడ్, నర్సింగ్ రావు, బల్మూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మషన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, బిక్కీ నాయక్, దేశ్య నాయక్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండల్, శ్యామ్, మహేష్, రాజు, రవి, జిల్లా నాయకులు మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

గ్యారంటీలు ఆరు.. అమలు ఒక్కటేనా..?

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ - తెలకపల్లి



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఒక్కటి మాత్రమే అమలు చేసి ఐదు గ్యారంటీలు అమలు చేశామని అబద్ధం చెపుతున్నారని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి, గౌరెడ్డిపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ బలపరిచిన నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్టయ్యిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు హామీల అమలు గురించి దేవుడిపై ఒట్టు పెట్టి మరొకసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయి. మంచినీళ్లు వస్తలేవు, పింఛన్లు వస్తలేవు. కేసీఆర్ పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలన్నీ తీసేస్తున్నారన్నారు. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. బీఆర్ఎస్ బలపరిచిన నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తామన్నారు. కాంగ్రెస్‌ను నిలదీయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు నొక్కాలి. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని ఒకటో నంబరు బటన్ నొక్కాలి. ఎంపీ అభ్యర్థి డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్పత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సురేష్

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పని చేస్తున్న చానిటేషన్ పేషంట్ పేరు సెక్రటరీ సూపర్వైజర్ కార్మికుల అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సురేష్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కార్మికులకు పెండింగ్ వేతనం చెల్లించాలని, అదనపు పనిభారం తగ్గించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని కోరుతూ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ దశరథంకి ఏఐటీయూసీ నాయకులు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ఎస్ఎస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఆస్పత్రి కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించడంలో తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీనితో కార్మికులు జీతం రాక నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు



త్వం డీఎంఈ పరిధిలోని జనరల్ ఆస్పత్రులకు, మెడికల్ కళాశాలలకు మార్చ్ వరకు వేతన బడ్జెట్ విడుదల చేసిందని అయినా కాంట్రాక్టర్ వేతనాలు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తోట కిరణ్ కుమార్ ఆస్పత్రి కార్మికులు మన్నెమ్మ, అలివేలమ్మ, బూరన్ బీ, అజ్మీరా, తదితరులు పాల్గొన్నారు.

మల్లురవి గెలుపునకై కార్యకర్తల సన్నద్ధం కావాలి

- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

మే 13న రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపునకు నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంటు పరిధిలోని సీపీఐ జిల్లా సమితి సభ్యులు మండల పార్టీ కార్యదర్శులు ప్రజా సంఘాల బాధ్యులు సన్నద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ముఖ్య అతిథిగా హాజరై పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ జిల్లా సమితి కార్యాలయం కే.లక్ష్మణ చారి భవన్‌లో నిర్వహించిన సమావేశానికి సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులు మొదటి నుంచి మంచి మిత్రులని, సీపీఐ



జాతీయస్థాయి కమిటీ నిర్ణయం మేరకు ఇండియా కూటమి సభ్యుల గెలుపునకు బూతుస్థాయి, గ్రామ స్థాయిలో కమిటీలకు చెప్పి, పార్టీని బలోపేతం చేయుటకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో 26 పార్టీలు కలిసి ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. బీజేపీకి మోడీ ప్రధాని అభ్యర్థిగా ఉన్నారని, ఇండియా కూటమికి ప్రధానమంత్రి పదవికి అభ్యర్థి ఎవరున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇండియా కూటమిలో చాలా మంది ప్రధాన మంత్రి అభ్యర్థులు ఉన్నారన్నారు. రాజ్యాంగం సూత్రాల ప్రకారం ప్రతి పార్లమెంట్ అభ్యర్థి ఇండియా కూటమి సభ్యుల గెలుపుకై కృషి చేస్తారని పేర్కొన్నారు. కూటమి సభ్యులు గెలిస్తే హిందువుల మంగళ సూత్రాలు లాక్కొని ముస్లింలకు ఇస్తారని మోడీ పేర్కొనడం గర్హనీయమన్నారు. దేశంలోని ప్రజల సంపదను 29మంది దోచుకొని బయటి దేశాలకు పారిపోయారని, అందులో 25మంది గుజరాతీయులే ఉన్నారని, ముస్లింలు ఒక్కరూ లేరని దుయ్యబట్టారు. మార్ఫింగ్ ఫేక్ న్యూస్ పెట్టారనే నెపంతో సీఎం రేవంత్ రెడ్డిపై కేసులు వేసి అరెస్టు జేయ చూస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ, అందోజు రవీంద్ర చారి, పాల మాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు హెచ్. ఆనంద్ జి, కేశవులు గౌడ్, వార్ల వెంకటయ్య, ఎస్ఎండి.ఫయాజ్, పర్వతాలు, వనపర్తి జిల్లా కార్యదర్శి విజయ రాములు, గద్వాల జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.యేసయ్య పాల్గొన్నారు.

దొంగలు హల్చల్ బంగారం నగదు చోరీ

ఉప్పునుంతల : నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం వెల్టూర్‌లో గురువారం అర్ధరాత్రి దొంగల హల్చల్ ఓ ఇంట్లో చొరబడి 4 తులాల బంగారం, 50వేల నగదు చోరీ చేశారు. ఎండాకాలం కావడంతో ఇంటి యజమానులు మేడమీద పడుకోవడం చూసి దొంగలు పక్కా ప్లానింగ్‌తో వచ్చారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెల్టూర్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బూరం నరేష్ యాదవ్ ఇంటి తాళం, బీరువా తాళాలు పగులకొట్టి 4తులాల బంగారం 50వేల నగదును ఎత్తుకెళ్లినట్లు యజమాని తెలిపారు. తిరిగి తెల్లవారుజామున కిందకి రాగా ఇంటి తాళాలు పగులకొట్టి ఉండడంతో లబోదిబో అంటూ ఇంట్లోకి వెళ్లగా బీరువాలు పగులకొట్టి చెల్లాచెదురు చేసి ఎత్తుకెళ్లారని తెలిపారు. అంతకన్నా ముందు కుమ్మరి రాములమ్మ తను ఒక్కతే ఉండగా ఇతర ఇంట్లో పడుకొని ఉండగా గమనించిన దొంగ ఇంట్లోకి చొరబడినట్లు ఆ ఇంట్లో ఏమీ లేకపోవడంతో వెనుతిరిగి బూరం నరేష్ వాళ్ల ఇంట్లోకి వెళ్లి చొరబడ్డారని తెలిపారు. గ్రామంలో కొన్ని చోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించగా జిల్లా పరిషత్ హైస్కూల్ ముందు అమర్చిన సీసీ ఫుటేజీ ఆధారంగా ఓ వ్యక్తి అర్ధరాత్రి 1:36 ప్రాతంలో ఊర్లోకి బుజం మీద గడ్డపార పెట్టుకొని చేతులకు బ్లౌజులు మాస్కు పెట్టుకొని వస్తున్నాడని గుర్తించారు. అసలే ఎండాకాలం కదా అని ప్రజలు మేడల మీద పడుకున్న సమయంలో ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

హజ్ యాత్రికులకు టీకాలు

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న భక్తులకు ఈనెల 4న ఉదయం 10గంటల నుండి నాగర్‌కర్నూల్‌లోని రూబీ గార్డెన్‌లో టీకా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజు మహబూబ్‌నగర్‌కు చెందిన జామియా నిజామియ కుచెందిన అలీమ్ ముఫ్తి ముహమ్మద్ మౌలానా హఫీజ్ ఫైజు ద్దీన్ ద్వారా శిక్షణా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ టీకా శిబిరాన్ని పర్యవేక్షిస్తారన్నారు. ఈ శిబిరాన్ని జిల్లాలకు చెందిన హజ్ యాత్రికులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఆర్ఎస్పీకే మద్దతుగా ప్రచారం

ఉప్పునుంతల : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉప్పునుంతల మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ మద్దతుగా జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు, అచ్చంపేట ఎన్నికల ఇంచార్జ్ నవీన్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మీ అందరి అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, సీనియర్ నాయకులు కట్టా గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలు నాయక్, నాయకులు శంకర్, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, బాలస్వామి, రాంప్రసాద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సయ్యద్ సద్రుద్దీన్ షా ఉర్సు

- నేడు ఖాత్మే ఖురాన్

కందనూలు : నాగర్‌కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డునగల సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలలో భాగంగా రాత్రి గంధోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం భక్తులకు పెద్ద యెత్తున అన్నదానం నిర్వహించారు. ఆదివారం దర్గా వద్ద చిరాగా (దీపోత్సవం)తో పాటు ఖతమే ఖురాన్ ఇతర ధార్మిక, ఆధ్యాత్మిక కార్యమాలు, ప్రసాద వితరణ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ని ఎంపీగా గెలిపించాలని కొల్లాపూర్ మండలం చింతలపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి, ఉపాధిహామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ ఉన్నారు.

మల్లు రవికి బీసీ సంక్షేమ సంఘం మద్దతు

కందనూలు : జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో గల బీసీ సంఘాలు బీసీలను సంఘటితం చేసి పార్లమెంటు నియోజకవర్గం అంతట బీసీలను చైతన్యపరిచి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని మెజారిటీ ఓట్లు వేయించి తమ వంతు కృషి చేస్తామని సంయుక్త ప్రకటనలో తెలిపారు. మా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీల అందరిని బీసీలను సంఘటితం చేసి కాంగ్రెస్‌కు ఓట్లు వేయించి రెండు లక్షల మెజార్టీతో డాక్టర్ మల్లు రవిని గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్. పట్టణ బీసీ సేన కొట్ర శ్రీనివాసులు. జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సుధాకర్ గౌడ్, పబ్బతి శ్రీనివాసులు, నాయకులు కుమ్మెర చెన్నయ్య, మంగలి కృష్ణయ్య, నిరంజన్, గంగోజి, బీసీ రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్, కాళ్ల చైతన్య, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- మైనార్టీ విభాగం ఇంచార్జీలు మాక్సూద్, హబీబ్

కందనూలు : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కేంద్రంలోని మస్జిద్‌ల వద్ద కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జీలు మాక్సూద్, హబీబ్ ఉర్ రహ్మాన్‌లు అన్నారు. ముస్లింలకు పాంప్లెట్లు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మల్లు రవి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నారని ముస్లిం మైనార్టీలు చేతి గుర్తుకు ఓటు వేసి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని ప్రభుత్వం ముఖ్యంగా సంక్షేమాన్ని పక్కన పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసమే ముస్లింలపై ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారని రిజర్వేషన్లను తొలగిస్తామని బహిరంగంగా ఒక ప్రధాని స్థాయిలో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ముస్లింలు ఆలోచించి ఓటు వేయాలని మీ ఓటు పక్కదారి పడితే అది బీజేపీకి బలమవుతుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ముస్లింలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిజినపల్లి మండల జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఖిజర్, మున్సిపల్ కౌన్సిలర్ ముహమ్మద్ నిజాం, కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు ఖాదర్, నూర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
నారాయణపేట
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

'పేట'లో మాజీ ఎమ్మెల్యే ఎన్ఆర్‌రెడ్డి రోడ్ షో



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి చిట్టెం నర్సిరెడ్డి విగ్రహం నుంచి పాదయాత్రగా రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాను కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేశారని , నారాయణపేట జిల్లాను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలగిస్తామని చెప్పడం ఎంతో బాధగా ఉందని అన్నారు. నారాయణ పేట జిల్లా ఉండాలి అంటే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రోడ్డు షో లో ప్రతి ఒక్కరికీ పలకరించుకుంటు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేయడం తగదు

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ. సలీం



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాను రద్దు చేస్తారని మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి ఆసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాను రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ఆహంకారంతో వ్యవహ రించిన మాజీ ఎమ్మెల్యే కు ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని ఎద్దేవాచేశారు. జిల్లా ఏర్పాటులో ఎస్ఆర్‌రెడ్డిది ఎలాంటి పాత్ర లేదని, అన్ని వర్గాల ప్రజలు, యువకులు జిల్లా కావాలని ఉద్యమిస్తే ప్రజల ఆకాంక్షను ఎమ్మెల్యేగా అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా ముఖం చాటేశారన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న జిల్లాను, జిల్లా ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తూన్నారని, ఇలాంటి దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మబోరన్నారు.

అనుచిత పోస్టులు పెడితే చర్యలు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నియమావళిని, జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సోషల్ మీడియా సైట్ల పై ప్రత్యేక నిఘా ఉంచాం, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలని ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మానటరింగ్ సెల్ ద్వారా పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కావున సోషల్ మీడియాలో ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి, కొన్ని వర్గాలను, కులాల పై అనుచిత వ్యాఖ్యలు వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, %ఇ% ట్విట్టర్ మొదలగు వాటిలో అనుచితమైన వాఖ్యలు, అనుచిత పోస్టింగ్ లు పెడితే అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని దృష్టి లో ఉంచుకోవాలని ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

వంశీచంద్‌రెడ్డి గెలుపు.. అభివృద్ధికి మలుపు

- కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌గౌడ్



ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేష్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డికి మద్దతుగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం పార్లమెంటు ఎన్నికల ఉట్కూర్ మండల ఇన్‌చార్జ్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ఆదేశను సారం.. ఉట్కూర్ మండలం ఓబ్లాపూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎంపీగా వంశీ గెలుపుతో పాలమూరు అభివృద్ధి కి మలుపు అవుతుందని.. దీంతో పాటు మక్తల్ ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి కి త్వరలోనే మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో అభివృద్ధి మరింతగా పరుగులు పెట్టనుందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేసి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జీ. లక్ష్మయ్య గౌడ్ , అంజప్ప , గోపాల్, శంకరప్ప, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్‌లో బూత్‌ల వారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా చేపడుతున్నారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ఓటర్లకు వివరించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, దుర్గం శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ శివరామరాజు, మైనార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి

మక్తల్ : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. మక్తల్ మండలం



కర్ని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఇంటింటి ప్రచారంలో బాగంగా ఓటర్లను హస్తం గుర్తుకు ఓటు వేయమని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కే. మహిబు, రాఘవేందర్ గౌడ్, మహబూబ్ పాషా ,భీమేష్ , నజీమ్, మల్లేష్, బాలరాజ్ ,శ్రీను, హుస్సేన్, అంజప్ప, నరసింహ, లింగం, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్లపై తనిఖీలు ఏవి..?



ఊట్కూర్ : మక్తల్ నుంచి నారాయణపేట వైపు వెళ్లే టిప్పర్ వాహనాలకు పర్మిషన్ ఉన్నాయో లేవో తెలియదు గానీ రోజు టిప్పర్లు వాహనాల ద్వారా ఇసుక మొరం తరలిస్తున్నారని మండల ప్రజలు పేర్కొంటున్నారు. మక్తల్ - నారాయణపేట ప్రధాన రహదారిపై ప్రతి నిత్యం టిప్పర్ వాహనాలు తిరుగుతున్నాయి. మక్తల్ -నారాయణపేట రహదారిపై బస్సులు కన్నా ఎక్కువ టిప్పర్లే దర్శనమిస్తున్నాయని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మక్తల్ వైపు నుంచి ఉట్కూరు చెక్ పోస్ట్ పై నుంచి నారాయణపేట వైపు ఈ వాహనాలు నడవడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతోందని వాహన దారులు వాపోతున్నారు. మరోపక్క కొల్లూరు నుంచి తిప్రస్‌పల్లి గ్రామ సమీపం వరకు రోడ్డు సరిగా లేకపోవడంతో ఇసుక మొరం టిప్పర్లు (భారీ వాహనాలు) కవర్స్ కొన్ని టిప్పర్లకు కనిపించవు..మరికొన్నిటిని టిప్పర్లు కవర్లు చుట్టుకుని వెళ్తున్నాయని రోడ్డుపై భారీ టిప్పర్లు వెళ్లడంతో దుమ్ముదుళి రహదారిపై వెళ్లే సమయంలో పడుతుందని ద్విచక్ర వాహన దారులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ద్విచక్రవాహనాలు నడప డానికి ఇబ్బందికరంగా మారుతుందని వాహన దారులు వాపోతున్నారు. నిత్యం తిరిగే టిప్పర్ వాహనాలను ఇసుక మొరం తరలిం చడానికి పర్మిషన్ ఉందో లేదో తెలియదని , పర్మిషన్ లేని వాహనాలు బయటపడే అవకాశం లేకపో లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక మొరం తరలించే టిప్పర్లను తనిఖీలు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

- జెడ్పీ పీఓ జ్యోతి ,డీఆర్ డీ ఓ రాజేశ్వరి

ఊట్కూర్ : జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలకు నమ్మకం కలిగించే విధంగా టెక్నికల్ అసిస్టెంట్ పంచాయత్ కార్యదర్శులు వివరించి పనులు కల్పించడంతో పాటు కూలీల సంఖ్యను పెంచాలని జెడ్పీ పీఓ జ్యోతి ,డీఆర్ డీ ఓ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం ఉట్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు . పని ప్రదేశంలో టెక్నికల్ అసిస్టెంట్ , పంచాయత్ కార్యదర్శులు ఉదయం 7 గంటల వరకు చేరుకోని పనులు చేయించాలని ఆదేశించారు. కూలీలకు వారం వారం డబ్బులు వస్తాయని ఎలాంటి ఇబ్బందులు లేవని వారికి భరోసా కల్పించే విధంగా వివరించాలని సూచించారు. ప్రభుత్వం వారం వారం అకౌంట్లో డబ్బులు వేస్తుందని పేర్కొన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు , పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహవరిస్తున్నారని, పద్ధతిని మార్చుకోవాలని సూచించారు. ఉదయం ఏడు గంటలకు టెక్నికల్ అసిస్టెంట్లు పని ప్రదేశంలోకి వెళ్లకుంటే కొలతలు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు . రెండు నెలలు కచ్చితంగా ఉపాధి పనులు టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. అవసరం ఉన్న గ్రామాల్లో మహిళా సంఘాల సహకారం తీసుకొని కూలీలు ఎక్కువ సంఖ్యలో వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ఒక జాబ్ కార్డులో ఎంతమంది పని చేస్తున్నారు.. 100 రోజులు పని చేసిన జాబ్ కార్డులు ఉన్నాయా తదితర అంశాలపై వారు ఆరా తీశారు. కూలీలకు పని ప్రదేశంలో ఎక్కువ సంఖ్యలో ఉండకుండా ఒక గ్రూపులో 20 మంది ఉండే విధంగా చూడాలని , కూలీల దగ్గర ఉండకుండా దూరం ఉండే విధంగా చూడాలని, అప్పుడే పని వేగవంతంగా జరుగుతుందని సూచించారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారా లేదా పంపిణీ చేస్తే ఎన్ని రోజులకు ఒకసారి పంపిణీ చేస్తున్నారని అన్నారు. అదనంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పెట్టుకున్నారా లేదా అని పంచాయతీ కార్యదర్శిలకు ఫిల్ అసిస్టెంట్లను సీనియర్ మేట్లను అడిగి తెలుసుకున్నారు. వారం వారం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కూలీలకు పంపిణీ చేయాలని ఆదేశించారు. నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు . పని ప్రదేశంలో టెంట్ మాదిరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , పంచాయతీ కార్యదర్శులు తమ బాధ్యతగా భావించి ఉపాధి పనులు పూర్తిస్థాయిలో కూలీలకు అందేవిధంగా చేయించాలని సూచించారు. ముందు పంచాయత్ కార్యదర్శులు , టెక్నికల్ ప్రెసిడెంట్ ,





ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల వారీగా ఉపాధి పనులపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని , పని విధానం మార్చుకోవాలని , లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి కూలికి రోజువారీగా రూ.300లు వచ్చే విధంగా పనులు కల్పించి చేయించాలని ఆదేశించారు. ఉపాధి పనిలో ఊట్కూర్ మండలం వెనుకబడిందన్నారు. ఉపాధి పనుల్లో వెనుకబడిన మండలానికి ప్రభుత్వం కేటాయించిన టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. కూలీల సంఖ్య ఎలా పెంచాలి.. ఏ విధంగా వారి నుంచి పనులు చేయించాలి.. తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన ఉండాలన్నారు. లక్ష్మీ పల్లి గ్రామంలో గత సంవత్సరం ఉపాధి పనులు చేసిన వారికి నేటికీ డబ్బులు రాని విషయం తమ దృష్టికి వచ్చిందని , వెంటనే పరిష్కరించాలని సూచించారు. కూలీలకు రెండు అకౌంట్లు ఉంటే ఎ అకౌంట్లో డబ్బులు పడిన విషయం టెక్నికల్ అసిస్టెంట్ పరిశీలించి వారికి అవగాహన కల్పించి డబ్బులు అన్ని విధంగా చూడాలని ఆదేశించారు. కూలీలు పని ప్రదేశం దగ్గర వెళ్లకముందే పంచాయతీ కార్యదర్శి , టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్ , మేట్ లు ముందుండి వారికి ఏ పనులు చేయాలి.. కొలతలు తదితర పని విధానం చూయించాలన్నారు. ప్రతి గ్రామం నుంచి కూలీలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్ , ఏపీవో సత్య ప్రకాష్ , వెలుగు ఏపీఎం నిర్మలతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ అసిస్టెంట్లు , సీనియర్ మేట్లు, పంచాయత్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

నెల సమావేశంనిర్వహించాలి : డీఆర్‌డీఓ

ఉపాధి దినం సందర్భంగా ప్రతి నెల సమావేశం నిర్వహించాలని డీఆర్ డీ ఓ రాజేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం ఊట్కూర్ మండల పరిషత్ భవనంలో ఏర్పాటు చేసిన ఉపాధి సమీక్ష సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్ , మేట్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఉపాధి దినం సందర్భంగా నిర్వహించే సమావేశంలో ప్రత్యేక అధికారి ఫీల్డ్ అసిస్టెంట్ మేట్లు జాబ్ కార్డు కలిగిన వారు గ్రామపంచాయతీ భవనం దగ్గర లేదా పని ప్రదేశంలో సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రతి వారం మేట్లకు సమావేశం నిర్వహించాలని, అందులో పని చేసే విధానం జాబ్‌కార్డు రాసే విధానం తదితర అంశాలను నమోదు చేసే విధానంపై సమావేశంలో చర్చించాలన్నారు . మందుగా మండలంలోని పెద్ద పొర్ల గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఆయాకార్యక్రమాల్లో ఎంపీడీవో ధనంజయ గౌడ్, ఏపీవో సత్య ప్రకాష్ , పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ , సీనియర్ మేట్లు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ సెగ్మెంట్ ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఈ నెల 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఆ పాఠశాలలో మొదటి అంతస్తులో నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించిన రెండు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూత్ లు, రెండవ అంతస్తులో మక్తల్ నియోజకవర్గానికి సంబంధించిన నాలుగు పోలింగ్ బూత్ లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సెంటర్ లోపలికి సెల్ ఫోన్ల ను అనుమతించరాదని అక్కడి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఓ గదిలో ఏర్పాటు చేయనున్న పోస్టల్ బ్యాలెట్ ల స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ కిటికీలు, తలుపులు పటిష్ఠంగా ఉన్నాయా ? లేదా అధికారులు సరి చూసుకోవాలని, స్ట్రాంగ్ రూమ్ బయట, లోపల సీసీ కెమెరాలను అమర్చాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఉట్కూర్, ధన్వాడ, మరికల్ తహసీల్దార్లు పాల్గొన్నారు.



స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి..

ఊట్కూర్ : స్పీడ్ బ్రేకర్ లేని కారణంగా వాహనాలు అతివేగంగా వెళుతున్నాయని వీటితో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట - మక్తల్ ప్రధాన రహదారి పైపున్న మండల కేంద్రమైన ఉట్కూర్ చెక్ పోస్ట్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా వాహనాలు వేగంగా వెళుతున్నాయని, దీంతో పలు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదని స్థానికులు వాపోతున్నారు. ఊట్కూర్ నుంచి నారాయణపేట - మక్తల్ వెళ్లాలన్న ఊట్కూర్ చెక్ పోస్ట్ దగ్గర ఊట్కూర్ చెక్ పోస్ట్ దగ్గర రోడ్డు క్రాస్ చేసి వెళ్లాల్సి ఉంటుందని, స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా వాహనాలు అతివేగంగా వస్తున్నాయని, అనుకోకుండా ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెక్ పోస్ట్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వార్త 6గంజాయి పట్టివేత



మక్తల్ : మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాచ్వర్ గ్రామ శివారులోని మహాలక్ష్మి దాబాలో వంట పని చేసే అనిల్ పాండే మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన వ్యక్తి దాబాలో పనిచేస్తూ గంజాయి అమ్ముతున్నాడన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. గంజాయి పట్టుకోని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి విచారణ అనంతరం అట్టి గంజాయి 80 గ్రాములు ఉందని, అక్రమంగా గంజాయి నిల్వ ఉంచి అమ్ముతున్న అనిల్ పాండే పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి పొలంలో గాని, పెరటిలో గాని పెంచిన, నిల్వ ఉంచి అమ్మిన అట్టి వ్యక్తులపై చట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు



ఊరుకొండ : విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వేంకట బాల్ రామయ్య పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య, కరస్పాండెంట్ సామల బాల్ రాజు విద్యార్థులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఊరుకొండ మండల టాపర్స్ సి.తేజశ్రీ (9.8), కె రూపశ్రీ (9.8), ఆర్ .శ్రీజ (9.7) యస్ .ప్రణతి (9.5)లతో పాటుగా 9 పాయింట్లు సాధించిన 18 మంది విద్యార్థులను వారి తల్లిదం డ్రులను శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మా నించారు. విద్యార్థులు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి.. ఇప్పటివరకు చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు, మండలానికి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయ బృందం, మండల ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖో ఖో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

కందనూలు : నాగర్ కర్నూల్ మండలంలోని పెద్ద ముద్దునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఖో ఖో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించడానికి గ్రామ సీనియర్ క్రీడాకారులు పాల్గొనీ క్రీడాకారులను పరిచయం చేసుకొని శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి సీనియర్ క్రీడాకారులు మల్లేష్, చిన్న, కేతపల్లి అంజిలు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరం 2024 సంవత్సరానికి గాను 30 రోజుల పాటు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ శిబిరంలో గ్రామీణ క్రీడాకారులకు మెలకువలు నేర్పాలని, క్రీడల్లో మంచిగా రాణించాలని ఉద్దేశంతో వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులందరూ ఈ శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని 30 రోజులపాటు ఖో ఖో ఆటలో మంచి మంచి మెలకువలు నేర్చుకొని రాబోవు కాలంలో జిల్లా రాష్ట్రస్థాయి జాతీయ స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు పెరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ, యూత్ క్లబ్ సభ్యు లు శివచారి, భాస్కర్, సీనియర్ క్రీడాకారులు ఆంజనేయులు,శివ, గణేష్ అంజి తదితరులు పాల్గొన్నా రని ఖోఖో వేసవి శిక్షణ శిబిరం కోచ్ వ్యా యామ విద్యఉపాధ్యాయులు సామా రమేష్ తెలిపారు.



ఆగిన మన ఊరు మనబడి పథకం పనులు

కోడేరు. మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ జీపీఎస్ ,సీపీఎస్ పాఠశాలలు మన ఊరి మనబడి పథకం కింద గత ప్రభుత్వం కూల్చివేసి కొత్త గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. పనులు ప్రారంభించి నేటికి సంవత్సరం దాటిన ఎక్కడి పనులు అక్కడ్నే ఆగిపోవడం అధికారుల పనితీరు మన కళ్లముందు కనిపిస్తుంది. వచ్చే అకాడమిక్ ఇయర్‌కి అయిన పనులు త్వరగా పూర్తిచేసి కొత్త గదుల్లో విద్యను అభ్యసించే అవకాశం అధికారులు విద్యార్థు లకు అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వి.రాజేష్ కోరారు. పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు సరైన వసతులు కల్పించి వచ్చే విద్యా సంవత్సరంలో అధిక మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి ప్రభుత్వ బడులను కాపాడుకునే విధంగా అధికారులు నాయకులు ముందుకు వెళ్లాలని కోరారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



ఇటిక్యాల : నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా జోగులమ్మ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఈ నెల 5న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నందున సభకు ముఖ్య అతిథులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హాజరు కావడంతో బహిరంగ సభ ప్రాంగణాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ రీతిరాజ్ పర్యవేక్షించారు. బందోబస్తు ఏర్పాట్లపై అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రవిబాబు లతో జిల్లా ఎస్పీ చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్, తదితర పోలీస్ స్టేషన్ ఎస్ఐలు , పోలీసులు, నాయకులు ఉన్నారు.

వాహన తనిఖీల్లో రూ.1,88.000ల స్వాధీనం

తిమ్మాజిపేట : మండలంలోని గుమ్మకొండ శివారులో శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించిన వాహనాల తనిఖీల్లో లక్ష 88 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పలపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం అనే వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా తన వాహనంలో రూ. 1,88,000 నగదు తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకొని విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దకొత్తపల్లి : శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 6గంటల వరకు నేషనల్ హైవే రోడ్డు మరమ్మతులు, 33కేవీ పెద్దకొత్తపల్లి సబ్ స్టేషన్ లో మరమ్మతులు, 33కేవీ లైన్స్ ట్రీ కటింగ్ పనులు చేసేందుకు 33కేవీలైన్స్ కి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పెద్దకొత్తపల్లి విద్యుత్ ఏ ఈ ప్రదీప్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే గ్రామాలు పెదకోతపల్లి, దేవుని తిరుమలాపూర్, పెద్దకారూపముల దేదినేనిపల్లి, యాపట్లా , జొన్నలబోగూడ, చిన్నకరూపముల చిన్నకొత్తపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీన్ని గమనించి విద్యుత్ వినియోగదారు సహకరించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి

- పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, రిజిస్టర్ల పరిశీలన
- పోస్టల్ బ్యాలెట్ ఓటును అందరు వినియోగించుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బీ.ఎం. సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గద్వాల సెగ్మెంట్, డీ పీఆర్ ఓ కార్యాలయంలో ఆలంపూర్ సెగ్మెంట్ కు సంబంధించి ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను పరిశీలించారు. అసెంబ్లీ సెగ్మెంట్‌ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను, ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఓటింగ్ సరళి పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా జరిగేలా జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

సప్లమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహణ

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 20 మంది ఉన్నందున అదనంగా 888 బ్యాలెట్ యూనిట్లు అవసరం మేరకు.. సప్లమెంటరీ రాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని గద్వాల నియోజకవర్గానికి 378 బ్యాలట్ యూనిట్లు, అలంపూర్ నియోజక వర్గానికి 363 మొత్తం 741 బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు మిగిలిన బ్యాలెట్ యూనిట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆధీనంలో రిజర్వ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు, ఆర్.డీ.ఓ రాంచందర్, ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్ , వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి.. బీఆర్ఎస్ నాయకులు



గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గట్టు మండలం , మాచర్ల గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరిత తిరుపతయ్య, నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఎం.పీ అభ్యర్థి మల్లు రవి సమక్షంలో బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హస్తం పార్టీ తోనే మార్పు జరుగుతుందని కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ప్రతి ఏడాది లక్ష రూపాయల సహాయం తదితర సంక్షేమ పథకాలతో అభివృద్ధి జరుగు తుందని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటి దివ్య వాణి, మాచర్ల వెంకటస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రిసెప్షన్ వేడుకల్లో.. బండ్ల చంద్రశేఖర్ రెడ్డి

ధరూర్ : జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండల్ చింటరేవులలో సదర్ నూరు భాష కుమారుడు ముస్తప్ప రిసెప్షన్ వేడుకల్లో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరూర్ శ్రీకాంత్ రెడ్డి, కాకులరం విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, సూరి, పరమేష్, దర్సెల్లి, బాబు నారాయణ, నల్లారెడ్డి , ధరూర్ మండల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఐటీఐ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలో ఉన్న ఐటీఐ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఐఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ శివకుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఐటీఐ కళాశాల 2011లో ప్రారంభమైందని, ప్రస్తుతం 240 మంది విద్యార్థులు ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఫిట్టర్, డ్రాఫ్స్ సివిల్, మెకానిక్ డీజిల్, కోపా, వెల్డర్ వంటి ఏడు రకాల కోర్సులు ఉన్నాయని, కానీ సొంత భవనం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం గంజిలోని వ్యవసాయ మార్కెట్ భవనంలో తాత్కాలికంగా కొనసాగుతుందన్నారు. వారు కూడా సంవత్సరానికి ఒకసారి ఖాళీ చేయాలని , ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. 2017లో ఐటీఐ కళాశాల భవనానికి నాలుగు కోట్ల 19 లక్షలు మంజూరయ్యాయని కానీ 8 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ పునాదులకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని కొన్ని తరగతి గదులలోని రేకులు పెచ్చులూడిపోవడంతో ఎండ విద్యార్థులకు నేరుగా తగులుతుందని అన్నారు. టాయిలెట్స్ కూడా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించి స్వయం ఉపాధికి ఉపయోగపడే ఇటువంటి వృత్తివిద్య కళాశాలలో కళాశాలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సొంత భవనం లేకపోవడంతో చాలామంది విద్యార్థులు ఐటీఐ లో చేరడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. కళాశాల ఉన్న ప్రాంతానికి దూరం ఎక్కువగా ఉండటం కూడా ఒక సమస్యగా మారిందని, అన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఐటీఐ కళాశాలకు సొంతంగా వెంటనే భవన నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శైలేష్ , రాజశేఖర్ , బాను ప్రసాద్ , సాయి కృష్ణ , అయిష్ , అవినాష్, హర్షద్ , మంజునాథ్ , ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



ఐదు గ్యారంటీలను ప్రజలకు వివరించండి

- కాంగ్రెస్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి



ధరూర్ : కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాగర్ కర్నూలు ఎంపీ అభ్యర్థి మల్లురవి సూచించారు. శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి అయిన తనను గద్వాల్ నియోజక వర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మీరందరూ కలిసి కట్టుగా ఒక సైనికుల కాంగ్రెస్ పార్టీ కోసం పనిచే యాలన్నారు. వీరితో పాటు గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి , బండ్ల రాజశేఖర్‌రెడ్డి , గట్టు తిమ్మప్ప , మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , గట్టు కృష్ణమూర్తి , గట్టు సత్యనారాయణ , నల్లారెడ్డి, కాకులరం విష్ణువర్ధన్ రెడ్డి , రమేష్ రెడ్డి. అమరావాయి విష్ణువర్ధన్ రెడ్డి, ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, పాగుంట సోంశేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లు రవి ని గెలిపిద్దాం ..

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని శుక్రవారం గద్వాల కేంద్రంలో అక్షయ లాడ్జీ దగ్గర పరిసర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. శుక్రవారం తెలంగాణ వీఆర్ఏ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది కావలి గోవిందు నాయుడు, డాక్టర్ మల్లు రవిని కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ స్థానాన్ని బహుమతిగా ఇద్దామని, ఈ ప్రాంత అభివృద్ధి సాధించు కుందామని అన్నారు. తెలంగాణ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నా రని , నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ డెలికేట్ కొల్లాపూర్ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ గంధం రాజశేఖర్ , ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలరాం తదితరులు పాల్గొన్నారు.




పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్



పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్, పెంట్లవెల్లి ఎస్ఐ రామన్ గౌడుతో కలిసి మండల కేంద్రంలోని జటప్రోలు, కొండూరు, గోపులాపూర్, పెంట్లవెల్లి గ్రామాలలో ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కావలసిన అన్ని వసతులను సమకూర్చాలని స్థానిక ఎస్సై రామన్ గౌడ్ కు సూచించారు. వాహనాల ను పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, ఎటువంటి వాహనాలపై అనుమానం ఉన్న వాటిని వెంటనే తనిఖీలు చేపట్టాలని అన్నారు. అక్రమంగా మద్యం రవాణా చేసిన బ్లాక్ మనీ ని తరలించిన వాటిని వెంటనే సీజ్ చేసి కేసు నమోదు చేయాలని సూచించారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహిం చాలని , ఎలాంటి సమస్యలు చోటుచేసుకోకుండా చూడాలని ఎస్ఐకి సూచించారు.

స్నేహితుడి కుటుంబానికి .. ఆర్థిక సహాయం



కొల్లాపూర్ : పట్టణంలో అంబేద్కర్ కాలనీ 4వ వార్డులో కర్నే శివాజీ గత 24 ఏప్రిల్ 2024న మృతి చెందింది. అంబేద్కర్ కాలనీలో యువ సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులందరూ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారిలో ఒకరైన మిత్రుడు యువకుడు యువ మిత్రుడు లేకపోవడం చాలా బాధాకరం వారి కుటుంబానికి భరోసాగా నిలుస్తూ వారికి ఆర్థిక సాయంగా 11,300లు అందజేశారు. ఈ సహకారంలో పాల్గొన్న సంస్థ గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్, అధ్యక్షులు బిజ్జ మధుసూదన్, ప్రధాన కార్యదర్శి మూలే రమేష్, బండి ఆనంద్ , కర్నే టీచర్ చెన్నకేశవులు , అవుట స్వామి ఇతర సభ్యులు బిజ్జ శివ, కర్నే నీలస్వామి , బిజ్జ నవీన్, మురళీధర్ , గుడిపాటి శివ, తదితర సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మరికల్ : చలివేంద్రాలు, అంబలి కేంద్రాలు బాటసారులకు బాసటగా నిలుస్తాయని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శుక్రవారం మరికల్ మండలంలోని అప్పంపల్లి స్టేజి దగ్గర ఏర్పాటుచేసిన బాలన్న గారి రాంరెడ్డి, సత్యమ్మ వారి జ్ఞాపకార్థకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలన్నగారి మోహన్ రెడ్డి చలివేంద్రం, అంబలి కేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు, ప్రయాణికులకు, ప్రజలకు చలివేంద్రాలు, అంబలి కేంద్రాలు వారి దాహార్తిని తీర్చడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. వేసవికాలంలో చలివేంద్రాన్ని, అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని నిర్వాహకుల్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలన్నగారి మోహన్ రెడ్డి, నారాయణరెడ్డి, సూర్యమోహన్ రెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని గెలిపిద్దాం

- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు



ఇటిక్యాల : ఎర్రవల్లి మండల పరిధిలోని బీచుపల్లిలోని సాగర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉమ్మడి ఇటిక్యాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడులు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో రైతులకు ఈ పదేళ్లపాటు ఇలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు, 24 గంటల కరెంటు, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడం జరిగిందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవడం, ప్రతి చివరి ఆయకట్టు వరకు సాగు నీరును అందించడం, రైతుల కోసం అహర్నిశలు శ్రమించిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని గర్వంగా చెప్తున్నానని అన్నారు.ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు తిరిగి చూసేలా తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రైతుల గురించి ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతుల పంటలు ఎండిపోతున్నాయి.. సరైన నీళ్లు, కరెంటు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి నేడు మనకు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఎన్నికల్లో చెప్పిన 6 గ్యారంటీల పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు బీ ఆర్ ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త కృషి చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ అధినేతకు గిఫ్ట్‌గా ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమానికి ఇటిక్యాల మండలం ముఖ్యనాయకులు జెడ్పీటీసీ హనుమంత్ రెడ్డి, ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి, డీసీసీబీ అధ్యక్షులు రంగారెడ్డి, జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, వావిలాల రంగారెడ్డి,కిషోర్, గార్లపాడు సుదర్శన్ రెడ్డి, చంద్రసేరెడ్డి, షేక్ పల్లి సర్పంచ్ మాజీ రవీందర్‌రెడ్డి రఘురెడ్డి, వేములశేఖర్ రెడ్డి, తి మ్మాపురం నారాయణ నాయుడు,రఘు సాగర్, కృష్ణ సాగర్, పరుశ సాగర్, రాగన్న, దాసరిగాల రాముడు, కొండేరు మాజీ సర్పంచ్ వీరన్న, ఎంపీటీసీ బొట్టు బిల్ల ఈరమ్మ వీరన్నపరిపూర్ణ,రాజు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

జిల్లాను రద్దు చేస్తే.. మరో ఉద్యమానికి సిద్ధం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా రద్దు చేస్తే మరో ఉద్యమానికి సిద్ధం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజాభిష్టానం మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లాను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆనాడు గద్వాల నియోజకవర్గంలో సబ్బండ వర్గాల ప్రజల పోరాటం ఫలితంగా 2016 అక్టోబర్ 16వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాను సాధించుకోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రజలకు పరిపాలన సులభంగా ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 33 జిల్లాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన సులభంగా జరిగే విధంగా ప్రతి జిల్లాకు కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజీ కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 140 రోజులకే పిచ్చి తుగ్లక్ పాలనను తలపిస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల 6 గ్యారంటీలకు అమలు పై, అభివృద్ధి పై దృష్టి పెట్టలేదన్నారు. ప్రజల సమస్యపై ఏనాడు కూడా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ జిల్లాలను రద్దు చేయాలని కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు సులభంగా జరుగుతున్న పరిపాలనను మళ్లీ ఒకసారి పూర్వం ఏ విధంగా ఉండేదో అదే విధంగా వచ్చే విధంగా సీఎం కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలను రద్దు చేస్తానన్న ఆలోచనను వెనక్కు తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్‌లో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీల పైన దృష్టి పెట్టి ప్రజలను అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లాను రద్దు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని, ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, గద్వాల టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, అన్వర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

